

రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు

చౌటుప్పల్, డిసెంబర్ 9: తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పీప ల్‌పహాడ్‌లోని రంగనాథ స్వామి ఆలయంలో శని వారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ యాదగిరి, మండల ఉపాధ్యక్షుడు మెట్టు మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి యర్ర అంజయ్య, దేవాలయ చైర్మన్ వినుకొండ సత్యనారాయణ, వార్డు సభ్యులు యర్రగోపాల్, వలిగొండ కల్యాణిరవి, మాధవి, మల్లేష్‌గౌడ్, యర్రయాదగిరి, సింగపంగ రంగయ్య, గట్టు మల్లేష్, బత్తుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. మునుగోడు: మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకో వాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తమ్‌రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.



కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సుధాకర్‌నాయక్

## ప్రజలు అభివృద్ధికి సహకరించాలి : సుధాకర్‌నాయక్

మర్రిగూడ, డిసెంబర్ 9: గ్రామస్తులు అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ సుధాకర్‌నాయక్ కోరారు. శనివారం మండలంలోని ఖుదాభక్షప ల్లిలో గల 4వ వార్డులో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్‌నాయక్ మాట్లా డుతూ సీసీ రోడ్ల నిర్మాణంతో వీధులు పరిశు భ్రంగా మారుతాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మగిరేష్, వార్డు మెంబర్లు మహ్మద్ జావీద్, పల్లె మహేందర్, ఆంబోతు లక్ష్మణ్ నాయక్, కారింగ్ యాదమ్మ, వంగాల కొండల్ రెడ్డి, గండు యాదయ్య, బీఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మాదగోని శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలకు మంత్రి పదవిని కేటాయించాలి

- గిరిజన విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చందూనాయక్

మర్రిగూడ, డిసెంబర్ 9: రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీలకు చోటు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం అమునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మెగావత్ చందూనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లంబాడీ బిడ్డలైన సీని యర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేలుగా గెలు పొందారని, వారికి మంత్రి పదవులివ్వకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని ఆరోపించారు. మళ్లీ రెడ్డి రాజకీయం మొదలైందని విమర్శించారు. లంబా డీల మంత్రి పదవిని కేటాయించాలన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తులు

కట్టంగూర్, డిసెంబర్ 9: చదువుకు దూరమై 14 ఏండ్లు నిండిన వారు ఓపెన్ టెన్త్, పదోతరగతి పూర్తయిన వారు ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తు చేసు కోవాలని ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ అం బటి అంజయ్య శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ నెల 11న చివరి తేదీ అని చెప్పారు. పదో తరగతి లో ప్రవేశం కోసం రికార్డు షీట్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఫొటోతో దరఖాస్తు చేయాలని తెలిపారు. అలాగే ఇంటర్‌లో చేరేందుకు కోసం పదో తరగతి టీసీ, మెమో, కుల ధృవీకరణ పత్రం ఆధార్ కార్డు, ఫొటోను అప్లికేషన్ ఫారంనకు జత చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9553935097, 9666964463 కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## ఘనంగా శివ మాలధారుల మహా పడిపూజ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 9: పట్టణ కేంద్రంలోని మంచినీళ్ల బావి శివాలయం వద్ద శనివారం శివ మాలధారులు మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు మురళి తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవా లని అన్నారు. ఈ పూజల్లో సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, మాజీ జడ్పీటీసీ సత్తయ్య యాదవ్, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, సట్టు సత్తయ్య, వేముల నర్సింహ, రాదారపు విజయలక్ష్మి, భక్తులు తదితరులు పాల్గొ న్నారు.

## ఆయకట్టు రైతుల శ్రమదానం

- రాచలకాల్వలో జాలకుంట వద్ద ఇసుక బస్తాలు వేసి నీటి వృథాకు అడ్డుకట్ట

శాలిగౌరారం, డిసెంబర్ 9: శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చే ప్రయాణ మార్గంలోని రాచలకాల్వలో జాలకుంట వద్ద వృథాగా పోతున్న నీటిని ఆయకట్టు రైతులు శ్రమదానం చేసి అడ్డుకట్ట వేశారు. రామగిరి, శాలిలింగో టం, గురజాలకు చెందిన రైతులు రాచకాల్వ వెంట బయలుదేరి వెళ్లి వృథాగా పోతున్న షట్టర్ల వద్ద ఇసుక బస్తాలు వేశారు. దీంతో నీటి వృథా ఆగిపో యింది. నీటిపారుదల శాఖ ఏఈ రాములు, రామగిరికి చెందిన రైతు ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో రాచ కాల్వలో శ్రమదానం చేశారు. దీంతో నీరు సాఫీగా ప్రాజెక్టులోకి చేరుతోంది. రైతులు అంజయ్య, శ్రీను, నర్సింహ, యాద య్య, దీటికుమార్, నాగరాజు, గణేశ్, రవి, నర్సయ్య, శంకర్ మరికొంత మంది శ్రమ దానం చేశారు.



ఇసుక బస్తాలు వేసి నీటి వృథాకు అడ్డుకట్ట వేస్తున్న ఆయకట్టు రైతులు

## పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం

మునుగోడు, డిసెంబర్9: మునుగోడు మండల శాఖ పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మునుగోడు మండల అధ్యక్షుడిగా గొడ్డటి నరసింహ, ప్రధాన కార్యద ర్శిగా మిర్యాల మురళి, గౌరవ అధ్యక్షుడిగా కల్లూరి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాశీరాం, ఆర్థిక కార్యదర్శిగా గడ్డం వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా పట్టేటి సైదులు, మహిళా కార్యదర్శులుగా జోర్రీ గల ధనలక్ష్మి, ఐతరాజు రేణుక, కార్యదర్శులుగా నరసింహ, నాంపల్లి విద్యాసాగర్, బోయపల్లి రవీందర్‌ను ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారు లుగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భిక్షపతి, రాష్ట్ర నాయకులు యాదయ్యగౌడ్ వ్యవహరించారు.



పీఆర్‌టీయూ నూతన కార్యవర్గ సభ్యులు

## జిల్లాలో మరో ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనల ప్రకారం ఆరు నెలల్లోపే ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉన్నది.

2021 మార్చి 29 నుంచి ఎమ్మెల్సీగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2015 ఎన్నికల్లో తొలిసారిగా ఇక్కడి నుంచి ఎమ్మెల్సీగా గెలుపొందారు. రెండోసారి కూడా బీఆర్ఎస్ నుంచి పల్లాకే అధినేత అవకాశం కల్పించారు. దీంతో 2021 మార్చి 14న జరిగిన పోలింగ్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 2 సంవ త్సరాల 9 నెలల పాటు శాసనమండలి సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించారు. ఈ నెల 3న వెలువడిన ఫలితాల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో అనివార్యంగా తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆదివారం తన రాజీనామా లేఖను శాస నమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి అందజే యడంతో ఆయన రాజీనామాను ఆమోదిస్తు న్నట్లు ప్రకటించారు. దీంతో రానున్న మూడు నాలుగు నెలల్లో మిగిలిన 3 సంవత్సరాల మూడు నెలల పదవీ కాలం కోసం ఉప ఎన్నిక జరుగ నుంది. దీంతో నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల సందడి నెలకొననుంది.

## ఘనంగా గాయత్రి యజ్ఞం

కొండమల్లేపల్లి, డిసెంబర్ 12: స్థానిక సత్యసాయి ఆశ్రమంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వ ర్యంలో శనివారం గాయత్రి యజ్ఞంను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా లలితా, విష్ణు సహస్రనామ మాలు తదితర పూజలు చేశారు. ఇక నుంచి ప్రతి నెల రెండో శనివారం ఆశ్రమంలో యజ్ఞం తదితర పూజలను నిర్వహించనున్నట్లు సభ్యులు తెలి పారు. అనంతరం భక్తులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల ధనయ్య, కాలం ప్రతాప్‌రెడ్డి, రావమళ్ల నర్సింహ, చంద్రమౌళి, దాచేపల్లి వెంకటేశ్వర్లు, జగన్, మంచి కంటి రాధ య్య తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ

- కేవైసీ అప్‌డేట్ చేయించుకునేందుకు బారులుదీరిన వినియోగదారులు

నిడమనూరు, డిసెంబర్ 9: ఆయిల్ కంపెనీల ఆదేశాల మేరకు గ్యాస్ ఏజెన్సీల వద్ద గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు పెద్దఎత్తున బారులు దీరి కేవైసీ అప్‌గ్రేడ్ చేయించుకుంటున్నారు. గ్యాస్ కనెక్షన్‌కు కేవైసీ చేయించేందుకు ఆధార్ కార్డు, గ్యాస్ బుక్, ఫోన్ నెంబర్ అప్‌డేట్ చేయించుకుం టున్నారు. ఈ నేపథ్యంలో ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం క్యూ కట్టారు. దీంతో ఎన్ని కనెక్షన్లు యాక్టివ్‌లో ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తు న్నారు. శనివారం మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ముందు వినియోగ దారులు బారులు దీరారు. పెద్ద అడిశర్లపల్లి, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, అనుముల, నిడ మనూరు మండలాల పరిధిలోని సుమారు 20 వేల మంది గ్యాస్ వినియోగదారులున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. కాగా.. ఐదు మండలా లకు చెందిన వినియోగదారులు పెద్దఎత్తున గ్యాస్ కార్యాలయానికి పని వేళలకు ముందే తరలివచ్చి ఇలా బారులు దీరారు. ఈ అప్‌డేట్ ఇటీ వల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 లకే గ్యాస్ కనెక్షన్ కోసమనే అపోహతో ఎగబడ్డారు.



నిడమనూరులో గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద బారులుదీరిన వినియోగదారులు